


గురువారం 19 జూన్ 2025 | పేజీలు : 10

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# అల్పాహం పంపిణీ

**354 వ రోజుకు చేరుకున్న ఉచిత అల్పాహార పంపిణీ**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్సీ రాజమౌళి జన్మదిన వేడుకలు**



**గజ్వేల్ :- జూన్ 18 ప్రజాజ్యోతి.** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ బుదవారం నాల్గవ సంవత్సరం 354 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ గోలి సంతోష్,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అందులో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి జన్మదిన సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, పదవికి వన్నె తెచ్చిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ద్వారకా వెంచర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొందరికైనా
# అందేనా?

**ఖాతాల్లోకి రైతు భరోసా**

**మొదటి విడతగా మూడెకరాల లోపు వారికి జమ**

**ఉమ్మడి జిల్లాలో 8.38లక్షల ఎకరాలకు రూ.502 కోట్లు**

**గత యాసంగిలో 2.27లక్షల మంది దూరం**

ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం 'రైతు భరోసా' కొందరికా? లేక అందరికా? అన్న చర్చ జోరుగా సాగుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 17,18,981 ఎకరాలకు రూ.859 కోట్లకుపైగా రైతు బంధును అందించేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత యాసంగిలో 4ఎకరాలలోపు వారికే రైతు భరోసా జమ చేసింది. దీంతో 40శాతం మంది రైతులు పెట్టుబడి సాయానికి దూరమయ్యారు. ఈసారి వానాకాలంలోనైనా అందరికీ జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

**ప్రస్తుతం అందిన రైతు భరోసా ఇలా..**

| జిల్లా | రైతులు | ఎకరాలు | రూ.కోట్లల్లో |
|---|---|---|---|
| సిద్దిపేట | 2,54,711 | 3,02,418 | 181,45,13,296 |
| మెదక్ | 2,25,764 | 2,24,319 | 134,59,15,589 |
| సంగారెడ్డి | 2,65,400 | 3,11,292 | 186,77,56,219 |






# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

కొల్చారానికి నిరంతరం సరఫరా కు అవకాశం ఉన్న ఆ ఊసే లేదు

మారని విద్యుత్ అధికారి తీరు

అప్పాజీ పల్లి రైతుల గోస వినేదెవరు...?

స్వంత దబ్బులతో మరమ్మత్‌లకు పూనుకున్న రైతులు

8

# "ఇది ఓ ఆదర్శ గ్రామం"

*"గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు" అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాల త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుండి రెండు లైన్ల రోడ్లు రోడ్లకు ఇరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్లుగా ఉంటుంది.*



# “ఇది ఓ ఆదర్శ గ్రామం”






**గజ్వేల్ :- జూన్ 18 ప్రజా జ్యోతి..**“గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు” అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాల త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుండి రెండు లైన్ల రోడ్లు రోడ్లకు ఇరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్లుగా ఉంటుంది. గత 8 సంవత్సరాలుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆ గ్రామం మత సామరస్యాలకు పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. ఇక్కడ కుటుంబాల సంఖ్య: 930 సామాజిక వర్గాల వారిగా కుటుంబాలు. (ముస్లిం మైనార్టీ:- ఈ గ్రామ రెవెన్యూ రికార్డు ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3300 ఎకరాల భూమి ఉంది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాలవారు ఉన్నారు. ఇది స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరు పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950 మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్లు చెబుతారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ( ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950 మే 22 ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికిమక్త, తునికి బొల్లారం గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుకు 20 కిలోమీటర్ల దూరంలో రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అన్ని రకాల రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1113 ఎకరాల 33 గుంటలు, స్థానికేతరులకు 1203 ఎకరాలు ఉన్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534. భూమిలేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాలుగా వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: దీజ:- 363-36 మైనార్టీ:- 25 ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయలు, ఆకుకూరలు, వరి ఆలుగడ్డ ఎక్కువగా పండిస్తారు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు మరియు చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఎక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతుంది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు,5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలు ఉన్నాయి. ఇంత పెద్ద గ్రామంలో ఒక హొటల్, ఒక స్వీట్ షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి. యువత కూడా వ్యవసాయ పనులు మరియు రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన మంచి వాతావరణం ఉంది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు చాలా దూరంగా ఉన్నారు. తక్కువ మంది ప్రభుత్వం ఉద్యోగులు ఉన్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ, చిన్న,చిన్న పంచాయతీలు కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్తులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులు ఉన్నాయి. గ్రామ పంచాయతీలో తొమ్మిది మంది సిబ్బంది ఒక ట్రాక్టర్ పనిచేస్తారు. గ్రామం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంట గ్యాస్ కనెక్షన్ ఉంది. వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. ఇక్కడ ఎక్కువగా %=జజ% ఇండ్లు ఉన్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. సుమారు 80 శాతం అక్షరాస్యత సాధించింది. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు మరియు జాతీయ జెండా గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలు ఉన్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్ స్టేషన్, స్మశాన వాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రం, మీసేవ సెంటర్, ప్రైవేట్ పాఠశాల,రైతు వేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుడి గుళ్ళు, మసీదు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ గ్రామస్తులు సుమారు 100 మంది పనిచేస్తారు. ఒక స్పిన్నింగ్ మిల్, రైస్ మిల్ ఉన్నాయి. సోలార్ పవర్ ప్లాంట్ ఉంది. స్థానికేతరుల భూములలో మామిడి తోటలు, ఫామ్ హౌస్ లు ఉన్నాయి.క్కడ 15 చెరువు,కుంటలు ఉన్నాయి. ఇక్కడి తపాల్ ఖాన్ చెరువు కిందనే హల్దీ వాగు పుట్టి 90 కిలోమీటర్ల ప్రవహించి మంజీరా నదిలో కలుస్తుంది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ పథకాలు రైతు బంధు / రైతు భరోసా, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ , ఆసరా/చేయూత పెన్షన్లు లాంటి పథకాలతో పాటు వృద్ధాప్య పెన్షన్లు 179 వితంతు పెన్షన్లు 184 వికలాంగుల పెన్షన్లు 36 బీడీ వర్కర్స్ పెన్షన్ 18 ఒంటరి మహిళల పెన్షన్లు 9 మొత్తం 426 మందికి పెన్షన్ వస్తుంది. అటు వ్యవసాయము ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులు ఆడుతున్నాయి. ఇక్కడ రెండు కుటుంబాలు మాత్రమే పేదరికంలో ఉన్నాయి. గత 8 సంవత్సరాలుగా నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉంది. గత పది సంవత్సరాలుగా ఒక రైతు, ఇద్దరు రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర ఒక కోటి పైన పలుకుతుంది. పనిలో, సమిష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది.పులి రాజు, సామాజిక కార్యకర్త,

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్,పెన్నులు పంపిణీ..



**గజ్వేల్ జూన్ 18 ప్రజాజ్యోతి..** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి పుట్టినరోజు సందర్భంగా బుదవారం గజ్వేల్ మండలం అహ్మదిపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, పెన్స్, వాటర్ బాటిల్స్, డ్రాయింగ్ మెటీరియల్స్ మరియు ఎగ్జామ్ పాడ్స్ పాఠశాల అధ్యాపకుడు బ్రహ్మాండ్లపల్లి బిక్షపతి మరియు పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ అధ్యక్షతన, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, అరీఫ్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర బాద్యులు తోట బిక్షపతి అహ్మదిపూర్ యువ నాయకులు రమేష్, ప్రభాకర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, మనం ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు ఉత్తునూరి సంపత్, ఐ వి ఎఫ్ జిల్లా అడ్వైసర్ దోమకొండ సతీష్, బి ఆర్ ఎస్ పట్టణ కోశాధికారి కొమురవెల్లి ప్రవీణ్, జిల్లా బాద్యులు అత్తెల్లి వెంకటేష్, అత్తెల్లి బాలేష్, రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొండి.

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్ జూన్ 18 ప్రజాజ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులలో బాగంగా బుధవారం నాడు గజ్వేల్ మండల్ అనంతరావుపల్లిలో తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్ తో కలిసి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి భూ సమస్యలున్నవారిని ఈ సదస్సును సద్వినియోగం చేసుకొవాలని కొరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి సదస్సులలో వందలాది భూ సమస్యలతో కూడిన ధరఖాస్తులు వస్తున్నందున వాటిని పటిష్టంగా బద్రపరిచి పరిష్కరించాలనన్నారు. గతంలో మాదిరిగా పేరుకు ధరఖాస్తులు తిసుకొని బట్టదాఖలు చేయొద్దన్నారు. భూ సమస్యలు పరిష్కరించి పెదల బతుకులలో వెలుగులుతెచ్చి స్వంత భూహక్కుదారులుగా గుర్తించబడేవిధంగా చేయలన్నారు. ఈ కార్యక్రమంలో దావనమైన మల్లేశ్, డి మల్లేశ్, ఐలయ్య,డి యాదయ్య, దాసరి రాజు, దావనమైన నర్సింలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

- కొండపూర్ లో ఘటన
- అనాథలైన భార్య పిల్లలు

**జగదేవపూర్: జూన్ 18(ప్రజాజ్యోతి)** అప్పులు ఓ కౌలు రైతును బలిగొన్నాయి. వాటిని తీర్చే మార్గం కనిపించక ఓ యువ కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొండాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తీగుళ్ల రాజు (35) అనే యువ కౌలు రైతు గత కొన్నేళ్లుగా పక్క గ్రామం దౌలాపూర్ లో ఓ రైతు వద్ద 3 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా రాజుకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద పెట్టుబడుల కోసం, కుటుంబ పోషణ నిమిత్తం సుమారు రెండు లక్షల వరకు అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం కనిపించక ఇంట్లో మనోవేదన చెందేవాడు. మృతుడు రాజు మనోవేదనతో ఇటీవల పక్షవాతానికి గురయ్యాడు. చేసిన అప్పులు, తీర్చే మార్గం లేక సతమవుతున్న రాజును అనారోగ్యం మరింత కలిచివేసింది. దీంతో తాను బ్రతికున్న ఏమీ ప్రయోజనం లేదని ఆవేదనతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో తన పురిగుడిసెలోనే పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కూలి పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన భార్య రాధ గమనించి



కుటుంబీకుల సహాయంతో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు రాత్రి 12 గంటలకు మృతి చెందాడు. మృతునికి కుమారుడు చరణ్, ఇద్దరు కూతుర్లు చైతన్య, వైష్ణవిలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జగదేవపూర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గత 30 ఏళ్ళుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులను ఆదుకోవాలి.





-తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణాకర్.

**జగదేవపూర్. జూన్ 18(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణాకర్ అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ లోని కొండ పోచమ్మ ఆలయం వద్ద తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకంను పాటల రూపంలో ప్రజలలోకి తీసుకొని పోవడానికి ప్రతి కళాకారుడు కీలకపాత్ర పోషించాలని అన్నారు. త్వరలో హైదరాబాద్ వేదికగా 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులతో కలిసి బహిరంగ సభ నిర్వహించి సభకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రులను ఆహ్వానం చేసి సభ నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా కళాకారులను ఆదుకోవాలని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పైగా ఎనలేని కృషిచేసి తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది తెలంగాణ పోక్ ఇండస్ట్రీకి చెందన సీనియర్ కళాకారులు ఉన్నారని అన్నారు. తెలంగాణలోని సీనియర్ కళాకారులకు ఇప్పటి వరకు తెలంగాణ పోక్ ఇండస్ట్రీలోని కళాకారులు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందలేదని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో కళాకారులకు న్యాయం జరిగేలా కోరాలని అన్నారు. ఇప్పటి తెలంగాణలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో కళాకారులను ప్రోత్సహించేలా ప్రతి నెలకు ఒక సభలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి హైదరాబాద్ లో 500 గజాల భూమిని ఇంటి స్థలం ఇవ్వాలని, కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని, కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ పోక్ ఇండస్ట్రీలోని కళాకారులకు ఆరోగ్య భీమా ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సత్తార్ బాయ్, రాష్ట్ర కోశాధికారి గజ్వేల్ వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జివెల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ సలహాదారులు దరువు అంజన్న, వరంగల్ శ్రీనివాస్, జంగిరెడ్డి, కోదాడ శీను, కళాంజలి రాజేష్, చికోడు నరసింహులు, కాదూరి గణేష్, వస్పరి విష్ణు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు జడల రమేష్, శంకర్ బాబు, మంకాల ప్రసాద్, మల్లిక్ తేజ, మంకాల నాగేష్, నవీన్ సాంబారే, పాత శ్రీధర్, ఫున్ శ్యామ్, కోడం సంతోష్, కోడం అజయ్, మల్లం మధు, మధు బాబు శాస్త్రి, చీకోటి నర్సింహులు, వినోద్ తదితరులను పాల్గొన్నారు.

## రూ.186 కోట్ల 60 లక్షల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ

...జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి ,జూన్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో గత మూడు రోజులుగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో రూ.186 కోట్ల.60 లక్షల రూపాయలు, 24 మండలాలకు చెందిన రెండు లక్షల అరవై ఐదు వేల 156 మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం వల్ల జిల్లాలోని సన్న,చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లాలు పంటలు సాగుచేసిన రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా రైతు భరోసానిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. వర్షాకాలం పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్ కు ఎకరాకు 6000 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన పెట్టుబడి సాయం డబ్బులతో రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్ పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

## అయినాపూర్ పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్



**కొమురవెల్లి,జూన్18,(ప్రజాజ్యోతి)** కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి అవసర రిత్యా రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై అభివృద్ధికై స్వామి గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పదివేల రూపాయలు అందజేయడం జరిగిందని అంతేకాకుండా వారి అబ్బాయిని ఈరోజు మా పాఠశాలలో చేర్పించడం చాలా సంతోషమని పదిమంది విద్యార్థులను ప్రైవేటు పాఠశాల నుండి మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత దుస్తులు ఉచిత పాఠ్య పుస్తకాలు సాంస్కృతిక క్రీడా మైదానం ఎటువంటి ఫీజు లేకుండా ఉచిత విద్య అందిస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిస్సింటి రత్నం,ఉపాధ్యాయులు పబ్బోజు రాజమౌళి, జి దశరథం,డి రాజయ్య,ఎస్ సిద్ధిలింగం,డి అజిత విజయ్ కుమారి, బి సంధ్యారాణి,ఎం యాదగిరి, ఎం శివుడు,ఎం ఎల్లయ్య, డి వెంకటయ్య,ఎస్ జైపాల్ రెడ్డి,ఎండి సయ్యద్, జి సుజాత, పి నర్సింలు, వెంకటేష్, బాలరాజులు పాల్గొన్నారు.

# ప్రతి పనికి ముడుపుల కోసం వేధిస్తున్నాడంటూ కార్మిక శాఖ అధికారిని నిలదీసిన ప్రజలు...

**బాధితులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు...**

**నారాయణఖేడ్, జూన్ 18 :** కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన కార్మిక శాఖ అధికారి ప్రతి పనికి ముడుపులు ఇవ్వాలని వేధించడమే. కాకుండా పనుల కోసం నెలల తరబడి కార్యాలయం చుట్టు తిప్పుకుంటున్నాడంటూ బుధవారం నారాయణఖేడ్ సహాయ కార్మిక శాఖ అధికారిణి లబ్దిదారులు నిలదీశారు. కార్మికుల కుటుంబాల సభ్యులకు ప్రసవానికి సంబందించి ప్రభుత్వం ద్వారా ఇప్పించాల్సిన ప్రోత్సాహం కోసం ముడుపులు అడుగుతున్నాడని, అయినప్పటికీ కార్యాలయానికి సక్రమంగా రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ పలువురు నిలదీశారు. స్కూల్ బస్సుల యజమానులకు కూడా లేబర్ లైసెన్సుల కోసం కూడా ముడుపులు అడుగుతున్నాడని, పలువురు ప్రైవేటు పాఠశాలల యజమానులు కూడా ఆరోపిం చారు. బాధితులు కార్మిక శాఖ అధికారిపై కాంగ్రెస్ నాయకులకు ఫిర్యాదు చేయడంతో ఆ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, మాజీ సర్పంచు శ్రీనివాస్, ఆరీఫ్, ఆర్జున్, క్రిష్ణ, రాజు, తదితరులు కార్యాలయానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్, మహేష్, శఫీ, సుజాత, ఆతీక్, సంజీవ్, హన్మంత్రావు, ఉమాపతి, తదితరులు తమకు న్యాయం ప్రసవాలకు సంబందించి స్కూల్ బస్సులకు, కార్మికులు మృతి చెందిన కుటుంబాలకు, వివాహాలకు సంబందించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించిన తమకు ఇబ్బందులకు గురి



చేస్తున్న కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్న ఇలాంటి అధికారుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయమై కార్మిక శాఖ అధికారి గిరిరాజ్ను ప్రశ్నించగా గతంలో ఉన్న అధికారుల వల్ల పనులు పెండింగ్లో ఉన్నాయని, తనకు అదనపు బాధ్యతలు ఉన్నందున, ఒక వారం నారాయణఖేడ్లో, మరో వారం హైదరాబాద్లో విధులు నిర్వహిస్తానని, ధరఖాస్తు చేసుకున్న పక్షం రోజుల్లో సహాయం అందే విధంగా చూస్తానన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్( ప్రజాజ్యోతి) జూన్18 :** మెదక్ జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అందుతున్న బోధనను, మరియు ఇతర సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మెరుగైన బోధన మరియు సౌకర్యాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లాకు నూతన నర్సింగ్ కాలేజ్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలోనే పనులు



ప్రారంభం అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి

**-ఎమ్మార్వో శ్రీనివాస్**

**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 18** తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామ పంచాయతీ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సును గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మార్వో శ్రీనివాస్



నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులకు ఏర్పడ్డ పలు సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించడం జరిగిందన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఏర్పడ్డ సమస్యలను సరిచేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, మండల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు జింక మల్లేశం, జింక చంద్రం, మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, బోయిని కుమార్, సిహెచ్ రాజు, రవి నాయక్, గోపాల్, నరేష్, బి నరసింగరావు, బి శ్రీకాంత్, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిశీలన

**విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 18 జూన్ :** హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, హవేలీ ఘన్పూర్ తహసిల్దార్ సింధూ రేణుకతో కలిసి మండలంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని, మద్దులవాయి, గ్రామములో మరో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ , జిల్లా ఎలక్ట్రిసిటీ స్టోర్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తదితర నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. క్షుణ్ణంగా డీటెయిల్ మ్యాప్ తయారు చేయమని తహసిల్దారును ఆదేశించడం జరిగిందన్నారు. తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట

**'అమ్మ మాట - అంగన్వాడి బాట'లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమ్మ మాట - అంగన్వాడి బాట' కార్యక్రమం బుధవారం నాడు




నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలే పిల్లల అభివృద్ధికి మొదటి మెట్టు కావడంతో వాటి అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదటి రోజునే యూనిఫాంలు, నోటుపుస్తకాలు అందజేస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారిగా అంగన్వాడీ చిన్నారులకు ప్రత్యేక యూనిఫాంలు అందిస్తున్నామని, ఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వినూత్న చర్య అన్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతీ బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్డు బిర్యానీ అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమ అనంతరం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, ఎమ్మెల్యే గారు స్వయంగా వారికి గుడ్డు బిర్యానీ వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్ రాజేష్ చౌహాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, పండరిరెడ్డి, ముంతాజ్ సెట్, రామకృష్ణ, ముదిరాజ్ శంకర్, సర్దార్ నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు, అధికారులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# భూ భారతి అవగాహన సదస్సు .(భూమి హక్కుల రికార్డు 2025 )

**ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ భూమి పూజ పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**కల్హే ర్. 18. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో ౧ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో భూభారతి. రైతు భరోసా. ఇంద్రమ్మ ఇళ్ల యొక్క నిర్మాణ పూజ వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితమైన అన్ని నిర్దేశమైన అంశాలతో ముందుకు నడుస్తుందని. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి గడిచిన పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన దరిద్రం ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు రాష్టం లో ప్రతి ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణఖేడ్ మండల్ తాసిల్దార్ , మరియు డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ తజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, కొండ రెడ్డి మాజీ ఎంపీటీసీ, మున్సిపల్ అధికారులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యలా విక్రయాలపై నిఘా పెంచాలి

**వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్పీ**




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18** : జిల్లా పోలీస్ కార్యాలయం లో టీ ఏస్ ఏన్ ఏ బి ఆధ్వర్యంలో ఏర్పాటు టోభాకొ ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (టో ఫెయి) వాల్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆవిష్కరించారు. విద్యాసంస్థకు 100 మీటర్స్ పరిధిలో ఉన్న దుకాణాలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను మరియు మత్తు పదార్థాలను అమ్మకూడదు. విద్య సంస్థలకు చుట్టూ ప్రక్కల దొంగ చాటుగా పొగాకు అమ్మేవారు కానీ మరియు అనధికారంగా మద్యం అమ్మేవారు కానీ లేక డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు అమ్మేవారు ఉన్నారేమో విద్య సంస్థల యాజమాన్యం నిఘా ఏర్పాటు చేసుకొని పోలీస్ లకు సమాచారం అందించాలి.విద్య సంస్థల ప్రవర్తన నియామవాలి లో పొగాకు వాడకం నిషేధం వంటి మార్గదర్శకాలను చేర్చాలి. విద్య సంస్థలో పొగాకు, మద్యం, డ్రగ్స్ వలన కలిగే అనర్ధాల గురించి విద్యార్థులకు వివరించాలి. విద్యా సంస్థల ప్రాంగణంలో సిగరెట్టు/ బీడీలు తాగిన పీకలు మరియు గుట్కా/పొగాకు ఉమ్మి వేసిన మచ్చలు ఉండకూడదు. విద్యా సంస్థల ప్రవేశ సరిహద్దు గోడకు పొగాకు రహిత విద్య సంస్థ అనే సంకేతాలను ఏర్పరచాలి. విద్యా సంస్థ లోపల/చుట్టుపక్కల పొగాకు త్రాగడం నిషేధం వంటే సైన్ బోర్డులను ఏర్పరచాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్, సైబర్ క్రైమ్ డీయస్పి సుభాష్ చంద్ర బోస్, డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విక్రయించడం చట్టరీత్యా నేరం.

**-ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు**

**-మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ.**




**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 18** మండల పరిధిలోగల ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి పని చేయాలని, అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన పాఠశాలల పట్ల చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని తూప్రాన్ మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు తరగతుల వారిగా విద్యార్థుల నుండి తీసుకుంటున్న ఫీజు వివరాలను కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు డబుల్ ప్రమోషన్స్ ఇవ్వడం సరైనది కాదని ఆవిధంగా ఎవరైనా చేసిన సరిదిద్దుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో ప్రిన్సిపల్స్ తగు చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని మానసిక, శారీరక వికాసం సమపాళ్లలో ఉన్నప్పుడే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని క్రీడల పట్ల ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం సూచించిన విధంగా క్రీడా పీరియడ్స్ విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు అందరూ ఆహ్వానితులే

**-జూన్ 20న నాలుగవ వార్షికోత్సవం**

**-మాజీ జెడ్పిటిసి ఆముద ఆంజనేయులు**



**లివెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్, 18** వెల్దుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు జూన్ 20వ నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి అముద ఆంజనేయులు అన్నారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి ఆముద ఆంజనేయులు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం ఈనెల 20వ తేదీన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు,హెూమాలు,అన్నదాన నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ వార్షికోత్స కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్లు సంజీవ్ గౌడ్, శేఖ గౌడ్, నరసింహా గౌడ్, సుధాకర్ గుప్తా, నరేందర్ గుప్తా తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.




ఎస్పై శంకర్

**అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంకర్ తెలిపారు. బుధవారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు, బాధితులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు ఫోన్ కాల్ చేస్తే ఓటిపిలు షేర్ చేయకూడదని, బ్యాంకు వివరాలు, తెలుపరాదని వివరించారు. సైబర్ నేరాల గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# అడిషనల్ ఎస్పీ కి సన్మానం




**అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ గారి ని బుధవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, గిరిజన సంక్షేమం నాయకులు, విస్లావత్ గోపాల్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రియాజ్, తదితరులు ఉన్నారు.

# సహాయ కార్మిక శాఖ అధికారిని నిలదీసిన బాధితులు





కార్యాలయం ఎదుట ఆందోళనలి

లంచం ఇవ్వనిది ఫైలు ముందుకు కదలదు.

బాధితులకు అండగా కాంగ్రెస్ నాయకులు

**కల్హే ర్./ నారాయణఖేడ్.. 18..జూన్. ట(ప్రజాజ్యోతి)ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మున్సిపాలిటీ లోని సహాయ కార్మిక శాఖ అధికారి లంచాలు ముట్టనిదే ఫైలు ముందుకు కదల్చడం లేదని, లంచం తీసుకున్న పనులు చేయకుండా నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని బాధితులు బుధవారం సహాయ కార్మిక శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అధికారిని నిలదీశారు. ఖేడ్ కు చెందిన మఠం అనీల్ కుమార్, వాజీద్, షఫీ, అతీక్, మహేష్, సుజాత, ఏవాన్ లు అధికారిని నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన మొదటి మరియు రెండవ కాన్పుల పథకం డబ్బుల కోసం, కొత్త కార్మిక కార్డుకోసం, ప్రమాద భీమా డబ్బుల కోసం తాము గత ఏడాది కాలంగా కార్యాలయం చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, రేపు మాపు అంటూ తిప్పుకుంటూ డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతాయని సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్ సాయిలు, అటెండర్ సున్నం నర్సింలు చెప్పడంతో ఒక్కొక్కరు రూ.2,500లు లంచం కూడ ఇచ్చామన్నారు. లంచం ఇచ్చిన కూడ నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. కార్యాలయానికి ఎప్పుడు వచ్చిన సహాయ అధికారి, జూనియర్ అసిస్టెంట్లు మాత్రం విధులకు హాజరుకాకపోవడంతో రోజు తిరిగి వెళ్తున్నామన్నారు. కొత్త కార్డుకోసం దరఖాస్తు చేసుకొని 5 నెలలు అవుతున్న నువ్వు కార్మికుడివని నమ్మకం ఏమిటీ? నువ్వు మంచి బట్టలు, చెప్పులు వేసుకున్నావు కాబట్టి నువ్వు కార్మికుడివి కావని దరఖాస్తును తిరస్కరిస్తున్నారని,డబ్బులు ఇస్తేనే పనులు జరిగితాయని నేరుగా ంంంంజవ్యక్తం చేశారు.అధికారి, సిబ్బంది అవినీతి, అక్రమాల గురించి తమ గోడును కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి, రాజు, శ్రీకాంత్ లకు తెలపడంతో వారు బాధితులకు అండగా నిలిచారు.

# బాలిక పై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి 3 ఏళ్ళు జైలు శిక్ష,

వేయి రూపాయల జరిమానా

మెదక్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీలిమ




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18:** బాలిక పై అసభ్యకరముగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి మెదక్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీలిమ 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1,000 రూపాయల జరిమానాను విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారని జిల్లా ఎస్.పి . డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ కోనేటి రాజు తండ్రి లక్ష్మినారాయణ అనే వ్యక్తి 2019 లో 6 సంవత్సరాల బాలిక తన సోదరుడితో ఆడుకుంటూ ఉండగ కోనేటి రాజు అనే వ్యక్తి పల్లీలు ఇస్తానని చెప్పి మభ్యపెట్టి బాలికను ఇంట్లోకి తీసుకు వెళ్లి అసభ్యకరముగా ప్రవర్తించారు. న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి డియస్పి కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత ఎసై ఎండి అహ్మద్ మోహిద్దీన్ సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి ఎఫ్ ఎసీ పోక్సో కోర్ట్ శ్రీమతి. జి. నీలిమ ఇట్టి కేసులో నిందితుడైన కోనేటి రాజు అనే నేరస్థుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు1 ,000/-రూ జరిమానా విధించారని తెలిపారు.ఈకేసు విచారణ చేసిన అధికారులు మెదక్ జిల్లా.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్ స్పెషల్ ట్రయిల్ పోక్సో కోర్ట్ పి. రాజ్ కుమార్, లైసనింగ్ ఆఫీసర్: ఎస్సై బి. విటల్ల,రవీందర్ గౌడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్: యం. కిరణ్ కుమార్ డియస్పి తూప్రాన్,ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్: నార్సింగి ఎస్సై ఎండీ. అహ్మద్ మోహిద్దీన్, సీడీ ఓ ఎ.సాయిబాబా లు ఉన్నారు.కేసును చెదించి శిక్ష పడేందుకు కృషి చేసిన అధికారులను సిబ్బంది నీ ఎస్పీ అభినందించారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

360 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

పలువురి పై కేసు నమోదు




**అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకుని అందులో ఉన్న 360 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు. మంగళవారం 161 జాతీయ రహదారిపై పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా సంగారెడ్డి వైపు నుండి నాందేడ్ వెళ్తున్న లారీని తనిఖీ చేయగా పిడిఎఫ్ రైస్ ఉందన్న అనుమానంతో సివిల్ సప్లై వారికి తెలియజేయడం జరిగిందన్నారు. డి సి ఎస్ ఓ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ చందన్ బై, లారీ ఓనర్ ఎండి షౌకత్, బియ్యం యజమాని రాజు రాథోడ్, తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, 360 క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్ సప్లై వారికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ శంకర్ వివరించారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కలిసిన నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి .

మంత్రి దామోదర్ రాజనర్సింహా .



**సంగారెడ్డి , జూన్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య, మర్యాదపూర్వకంగా మంత్రి ని బుధవారం సంగారెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంగారెడ్డి జిల్లాలో ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళికలను రూపొందించాలని మంత్రి, జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు నేస్తం, భూభారతి చట్టం అమలు, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, శిశు సంక్షేమ పథకాల అమలు కు కృషి చేయాలని మంత్రి, కలెక్టర్ కు సూచించారు. సామాన్యులకు ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేలా కృషి చేయాలని మంత్రి సూచించారు.

## జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఎంఈఓ కు వినతి పత్రం.



**కల్హే ర్./నారాయణఖేడ్. 18. జూన్ ట ప్రజా జ్యోతి.. ఈ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని మండల విద్యాధికారి విశ్వనాథ్ మండల పరిధిలోని తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో జర్నలిస్టుల వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు అధ్యక్షుడు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా విద్యాధికారి జూన్ 11వ తేదీన జారీచేసిన ఎల్.ఆర్ నెంబర్ 3106/బి/2025 సర్క్యులర్ ను జారీ చేయడం జరిగిందన్నారు. జారీ అయిన సర్క్యులర్ నారాయణఖేడ్. మరి పరిసర మండలాల్లోని. కల్హే ర్. సిర్గాపూర్ నిజాంపేట్. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంఇఓ నారాయణఖేడ్ లోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ ఖైసర్, మధుసూదన్ రెడ్డి (మధు), గోపి, రౌఫ్, డైనియల్, వెంకటేశం, పుండరీకం, కాశీనాథ్, రాములు, బాలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వచ్చే ఎన్నికలు జరుపుకోవాలి







**ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**తొగుట సీఐ షేక్ లతీఫ్**

**రాయపోల్ ఎస్ ఐ విక్కుర్తి రఘుపతి**

**రాయపోల్ జూన్18.** ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుకోవాలని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని అనాజిపూర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎటువంటి గొడవలు జరగకుండా అందరూ ప్రజాస్వామ్య బద్ధంగా సజావుగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రజలు సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని తెలియని లింకులు క్లిక్ చేయవద్దని. డిజిటల్ అరెస్టులను నమ్మరాదని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని. ద్విచక్ర వాహనాదారులు కచ్చితంగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని. గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా తొగుట సిఐ షేక్ లతీఫ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి. ఏఎస్ఐ రాజు పోలీసులు. గ్రామస్తులు. యువకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అండగా కాంగ్రెస్ భరోసా

**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** రైతులకు అండగా కాంగ్రెస్ భరోసాను ఎల్లప్పుడూ అందిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఎప్పుడు రైతుల పక్షాన నిలబడింది అని కాంగ్రెస్ ది రైతుల ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో వానకాలం సందర్భంగా రైతులకు రైతు బంధును వారి ఖాతాలోకి నగదు జమ చేసి భరోసా కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే వెనక్కి తీసుకోదు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది అని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి దీవించాలని అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ప్రజలు రైతుల ఉసురు పోసుకున్న కేసీఆర్ ను ప్రజలు క్షమించరు అని అన్నారు. మీరు



చేసిన పాపాలు అవినీతి అంత బయటపడింది అని ప్రజలు రైతులు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ఈకార్ రేసింగ్ కాళేశ్వరంలాంటి ప్రతి పథకంలో అవినీతి జరిగింది అని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం త్వరలోనే జైలుకెళ్లడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షద్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం ఫయాజ్ అనిల్ పవన్ విగ్నేష్ చందు సుధీర్ నజ్జు పాల్గొన్నారు

# బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి , జూన్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో అవగాహన కార్యక్రమం పాస్తాపూర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ మహిళల చట్టాలు ,బాల్య వివాహాల నిర్మూలన,విద్య ప్రాముఖ్యత,హెల్ప్ లైన్ నెంబర్లు,ఆరోగ్య సూత్రాలు వంటి తదితర అంశాలు తెలియజేశారు ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి, బ్రతికనివ్వాలి అనే ఉద్యేషం తో ప్రతిజ్ఞ మరియు మొక్కలు నాటడం




జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నీరజ,స్కూల్ హె చెం,హెల్త్ సూపర్వైజర్లు,విశాల,అంగన్వాడి టీచర్లు,ఆశలు, ఎఎన్ఎంలు మరియు సిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమసమాజ నిర్మాణశీ

**గురుకులా పాఠశాలలు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలి**

**బాలికల విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహం అందించాలి**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొరివి వినయకళ**



**రాయపోల్ జూన్ 18 ప్రజా జ్యోతి:** విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొరివి వినయ కళ పేర్కొన్నారు. గురుకులాల్లో అడ్మిషన్స్ పైన మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వనజ తో కలిసి మండల వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలువురు ప్రిన్సిపాల్స్ తో కలిసి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృధా చేసుకుంటున్నారని , వాటన్నింటి నిర్మూలనకు విజయ్ సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి వీలు కుదురుతుందని అన్నారు. సమాజంలో మార్పుకు నాంది పలికిన అంబేద్కర్,ఫూలే విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. అనంతరం మండల ప్రభుత్వ కళాశాల, మోడల్ స్కూల్, కె జి బి వి లలో అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ హేమ లత, పుష్ప లత,డాక్టర్ జి ఆర్ రమాదేవి, డాక్టర్ సుహాసిని, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి , జూన్ 18 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లాలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి న్యాయస్థాన సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ప్రధాన న్యాయమూర్తి కి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలు చేసే న్యాయ సహాయ కార్యక్రమాలపై ఇరువురు కొద్ది సేపు చర్చించారు.



# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం







**కొల్చారానికి నిరంతరం సరఫరా కు అవకాశం ఉన్న ఆ ఊసే లేదు**

**మారని విద్యుత్ అధికారి తీరు**

**అప్పాజీ పల్లి రైతుల గోస వినేదేవరు...?**

**స్వంత డబ్బులతో మరమ్మత్ లకు పూనుకున్న రైతులు**

కొల్చారం ( ప్రజా జ్యోతి) జూన్ 18 : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎలాంటి సమస్య లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలనీ ఆదేశించిన అవి బుగ్గిపాలు అవుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు రైతుల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతుంది. కొల్చారంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి త్రిపేస్ సరఫరా కావలసిన అప్పాజీ పల్లి లో విద్యుత్ అధికారుల తీరుతో నిత్యం జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ లైన్లు వైర్లు తెగిపడి వ్యవసాయపొలంలో దర్శన మిస్తున్నాయి. ప్రతి వారంలో రెండు మార్లు విద్యుత్ లైన్ల కింద చెట్లు కొడుతున్నామని ప్రకటనలు చేస్తున్న ఏఈ సమస్యలు అమలు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కరెంట్ కట్ చేయడం ఏంటని మండల ప్రజలు వాపోతున్నారు. వారం వారం చెట్లు కొడుతున్నామని చెప్పి విద్యుత్ అంత రాయానికి సహకరించాలని ప్రకటనలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారనడానికి నిలువెత్తు నిదర్శనాలే అందుకు సాక్ష్యాలుగా మిగులుతున్నాయి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు సర్వీస్ చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులు సూచిస్తున్నా ఏఈ, ఇతర సిబ్బంది తీరు అందుకు పూర్తి భిన్నంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతోంది. విద్యుత్ తీగలు వ్యవసాయ పొలంలో నేలను తాకుతున్నా పట్టించుకో వడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో నిత్యం రోజు లో పది నుండి పదిహేను సార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కొడిపల్లి 1-32 కేవి నుండి కొల్చారం సబ్ స్టేషన్ కు సరఫరా లో సమస్య ఏర్పడినపుడు మెదక్ వైపు నుండి మంభోజపల్లి నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరి సమీపంలో కొల్చారం సబ్ స్టేషన్ కు విద్యుత్ ను నిరంతరం సరఫరా చేసేందుకు సంవత్సరం క్రితమే కట్ పాయింట్ ఏర్పాటు చేశారు. అక్కడ నుండి తీసుకునే అవకాశం ఉన్న ఏఈ నిర్లక్ష్యం వల్ల సమస్య వచ్చి నప్పుడల్లా మండల కేంద్రంతో పాటు పరిసరా గ్రామాలన్నీ చీకట్లోనే మగ్గుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నప్పటినుండి దుక్కులు సైతం సాగుచేయకుండా కింద పడిన వైర్లను తీసి తమరికి సమస్యను పరిష్కరించాలని అప్పాజీ పల్లి రైతులు పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడతో బుధవారం ఆ ప్రాంత అప్పాజీ పల్లి రైతులు ప్రై వెట్ గా స్తంబాలు కొనుగోలు చేసి అమర్చుకొని నెలకొరిగినా వైర్లను వారే సరిచేసుకునే దుస్థితి నెలకొంది. మండల కేంద్రం కొల్చారం తోపాటు దుంపలకుంట, పైతర, రంగంపేట్, వరిగుంతం, పోతంశెట్టిపల్లి, అంసానిపల్లి సబ్ స్టేషన్ల లో ని వివిధ గ్రామాల్లో విద్యుత్ లైన్లు చెట్ల కొమ్మలతో సహవాసం చేస్తూ దర్శనమిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మిన్న కుంటున్నారు. వీటిలో కొన్ని సబ్ స్టేషన్ల పరిధిలో కనీసం జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదు. ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో హైటెన్షన్ (హెచ్ టీ) విద్యుత్ తీగల వరకు దట్టంగా పిచ్చి తీగలు పాకి ఉన్నాయి. దాంతో అటు ప్రజల ప్రాణాలకు ఇటు నోరులేని పశువుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో విద్యుత్ తీగలు చెట్ల మధ్య నుంచి వెళుతున్నాయి. దాంతో ఆ ప్రాంతంలో అటు ప్రజల ప్రాణాలకు ఇటు పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రమాదం సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యలకు ఉప క్రమించడం, లేదా ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిది కదా అని మండల ప్రజలు అంటు న్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతు న్నారు

# భూ భారతిలో దరఖాస్తుల వెల్లువ

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును తాసిల్దారు శ్రీనివాస్ పర్యవేక్షించారు.. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూ భారతి కి దరఖాస్తులు 112 రాగా అందులో పెద్ద శంకరంపేట నుంచి 34 దరఖాస్తులు తిరుమలాపురం గ్రామం నుండి 78 దరఖాస్తులు వచ్చాయని రైతులు తీసుకువచ్చిన దరఖాస్తులను స్వీకరించి వారికి రసీదులు అందజేశామన్నారు.. భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను అన్నిటినీ పరిశీలించి అట్టి సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.....

## ప్రతి వేంచర్ నుంచి 10 శాతం భూమి గ్రామ పంచాయతీకి కేటాయించాలి...

**ఓపెన్ ఎంక్వయిరీలో తాసిల్దార్ కు గ్రామ ప్రజల వినతులు**

**గ్రామసభ లేకుండా ఎలాంటి అనుమతులు ఏర్పాటు చేయొద్దని ప్రజల వినతి**

**కళ్ళకల్ శ్రీ సాయి వెంచర్ లో 10 శాతం కేటాయించిన పంచాయతీ భూమి ఏమైందని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు**



**మనోహరాబాద్, జూన్ 18 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కళ్ళకల్ శ్రీ సాయి వెంచర్ భూమిలో 10 శాతం భూమి గ్రామపంచాయతీకి కేటాయించినట్లు కేటాయించి ఆ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అమ్ముతున్నట్లు కళకళ గ్రామానికి చెందిన వ్యక్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డి ఎల్ పి ఓ, అప్పటి పంచాయతీ కార్యదర్శులు,బుధవారం, కలకల్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజలతో ఓపెన్ ఎంక్వయిరీ లో పాల్గొనాలి కాగా రెవెన్యూ అధికారి అయిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఒకరి పాల్గొని ఓపెన్ ఎంక్వయిరీ నిర్వహించారు ప్రజలతో కలిసి ఇందులో భాగంగా కాల్ లెక్కలు మేజర్ గ్రామపంచాయతీ కావడంతో 22 వెంచర్లు ఉన్నాయని ప్రజలు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రతి వెంచర్ నుంచి 10 శాతం గ్రామ పంచాయతీకి భూమి కేటాయించాలని హెచ్ఎండిసి లేఅవుట్ అప్రూవల్ అయి ఉండాలి లేనియెడల వేయించాలి ఏర్పాటు చేస్తే పై తగు చర్య తీసుకుంటామని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, గురు స్వామి జగ్గం ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేష్, రైతు సంఘం అధ్యక్షుడు మల్లేష్, అచ్చగాని ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెర్రీ థామస్ జన్మదిన వేడుకలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18:** ఆకలితో ఉన్న పేదలకు తన వంతు సహకరించడంలోనే సంతృప్తి ఉందని చెర్రీ థామస్ అన్నారు.జిల్లా కేంద్రం లోని మెదక్ పట్టణంలోని బుధవారం గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సంస్థ సెక్రటరీ జాయి మూర్రే బహుమతి దంపతుల కుమారుడు చెర్రీ థామస్ జన్మదిన వేడుక సందర్భంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రతి నెలా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్టు జాయ్ ముర్రే స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చెర్రీ, ఫెర్రీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అవధులు లేని ఆనందంలో అన్నదాత

రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

జిల్లాలోని 2,25,490 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ

రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 18:** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,25,485 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.డి బిటీ ఫెయిల్యూర్ అయిన వారు మరల వారికి సంబంధించిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి సంప్రదించగలరు. జూన్ -5 లోపు కొత్తగా పట్టా పుస్తకం వచ్చినవారు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి జూన్ -20 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

# ప్రతి వేంచర్ నుంచి 10 శాతం భూమి గ్రామ పంచాయతీకి కేటాయించాలి

- ఓపెన్ ఎంక్వయిరీలో తాసిల్దార్ కు గ్రామ ప్రజల వినతులు
- గ్రామసభ లేకుండా ఎలాంటి అనుమతులు ఏర్పాటు చేయొద్దని ప్రజల వినతి
- విచారణ 24వ తేదీకి వాయిదా వేసిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి
- కళ్ళకల్ శ్రీ సాయి వెంచర్ లో 10 శాతం కేటాయించిన పంచాయతీ భూమి ఏమైందని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు



**మనోహరాబాద్, జూన్ 18 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కళ్ళకల్ శ్రీ సాయి వెంచర్ భూమిలో 10 శాతం భూమి గ్రామపంచాయతీకి కేటాయించినట్లు కేటాయించి ఆ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అమ్ముతున్నట్లు కళకళ గ్రామానికి చెందిన వ్యక్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డి ఎల్ పి ఓ, అప్పటి పంచాయతీ కార్యదర్శులు, బుధవారం, కలకల్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజలతో ఓపెన్ ఎంక్వయిరీ లో పాల్గొనాలి కాగా రెవెన్యూ అధికారి అయిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఒకరి పాల్గొని ఓపెన్ ఎంక్వయిరీ నిర్వహించారు ప్రజలతో కలిసి ఇందులో భాగంగా కాల్ లెక్కలు మేజర్ గ్రామపంచాయతీ కావడంతో 22 వెంచర్లు ఉన్నాయని ప్రజలు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రతి వెంచర్ నుంచి 10 శాతం గ్రామ పంచాయతీకి భూమి కేటాయించాలని హెచ్ఎండిసి లేఅవుట్ అప్రూవల్ అయి ఉండాలి లేనియెడల వేయించాలి ఏర్పాటు చేస్తే పై తగు చర్య తీసుకుంటామని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, గురు స్వామి జగ్గం ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేష్, రైతు సంఘం అధ్యక్షుడు మల్లేష్, అచ్చగొని ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోమ్య నాయక్. గిరిజన తాండ లో ఇందిరమ్మ గృహ నిర్మాణాల శంకుస్థాపన

ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్. 18. జూన్ ట(ప్రజా జ్యోతి** ఈ సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మాసన్ పల్లి, పోమ్యా నాయక్ తండాలో బుధవారం ఎంపీడీఓ రమేశ్ బాబు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. వెంటనే బిల్లులు చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ గృహ సముదాయ ప్రారంభ కార్యక్రమంలో . పంచాయతీ సెక్రెటరీ. నాయకులు. రాములు లచ్చు నాయక్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## భూ భారతి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రైతులకు అవగాహన...

మనోహరాబాద్ దండుపల్లి గ్రామాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ నాగేష్,

ఓ కబ్జాల పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని జాయింట్ కలెక్టర్ నగేష్ వెల్లడి



**మనోహరాబాద్, జూన్ 18 ( ప్రజా జ్యోతి)** మండలంలోని భూభారతి కార్యక్రమంలో మనోహరాబాద్, దండుపల్లి, గ్రామాలలో జరిగిన భూభారతి కార్యక్రమంలో బుధవారం, జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, భూ భారతిపై రైతులకు అవగాహన నిర్వహించారు. అర్జెంట్ కలెక్టర్ తో పాటు మనోహర్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. భూ భారతిలో ఓ సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా స్థానిక తహసిల్దార్ కు అర్జీలు వినిపించుకోవాలని జాయింట్ కలెక్టర్ నగేష్ తెలిపారు. భూ భారతి తో భూ సమస్యలు తీరుతున్నాయని ఎవరు ఇలాంటి కబ్జాలకు గురి చేయకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ అన్నారు. జిల్లాలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్ అన్నారు.

## జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సిసి రోడ్లు, యూజీడి పనులకు శంకుస్థాపన



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(జూన్18)** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం జీఎంఆర్ మోడల్ జర్నలిస్ట్ కాలనీ లో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం రెండు సంవత్సరాల క్రితం వందమంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు 60 లక్షల రూపాయల సొంత నిధులతో ఆరోగ్య భీమాను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, జంగారెడ్డి, రామచందర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం




**6517.51 కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళిక**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18 :** ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.వచ్చే వార్షిక సంవత్స రానికి ( 6517.51 ) కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలులో సంబంధిత శాఖల అధికారులు బ్యాంకు మేనేజర్స్, వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో బ్యాంకుల రుణ వితరణ మరియు బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై డీసీసీ / డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం జిల్లాలో స్వయం ఉపాధి, రంగాలలో లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రాధాన్యతనిస్తూ రైతాంగానికి లోన్స్ మంజూరు చేయాలన్నారు .కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు అందించి తోడ్పాటున అందించాలన్నారు. జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2024-25 ప్రకారం వివిధ రంగాలలో 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, 4366.84 కోట్లు (74.55%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఇందులో వ్యవసా యతర రుణాల లక్ష్యం .3647.75 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో 2857.75 కోట్లు (78.34) మంజూరు చేయటం జరిగింది. పంట రుణాల లక్ష్యం 2267.25 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ. 1603.80 కోట్లు (70.74) మంజూరు చేయటం జరిగిందని చెప్పారు. ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయడంలో చొరవ చూపుతున్న బ్యాంకర్స్ ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో 2025-26 వార్షిక ఋణ ప్రణాళిక ను ఆవిష్కరించారు.మొత్తం జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2025-26 కు రూ: 6517.51 కోట్లు కేటాయించగా, పంట రుణాలు 1977.46 కోట్లు, వ్యవసాయ రుణాలు : 3971.05 కోట్లు, ప్రాధాన్యత రంగానికి : 5481.60 కోట్లు గా కేటాయించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్ డిఓ - శ్రీ శ్రీనివాస్ , ఎల్ డియం - శ్రీ నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ - శ్రీ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ - శ్రావ్య , వివిధ వాణిజ్య, సహకార మరియు ఆర్ ఆర్ బి బ్యాంకుల కంట్రోలర్స్, బ్రాంచ్ మేనేజర్ లు, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగు దలకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాది.

**మెదక్ డి.డబ్ల్యు. ఓ హైమావతి......**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పిల్లల ఎదుగు దళకు అంగన్వాడీ కేంద్రాల్లో అధించే ఆహారం వారి ఎదుగుదలకు బోధించే విద్య వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తాయని మెదక్ డి డబ్ల్యు ఓ హైమావతి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు . అనంతరం మాట్లాడుతూ రెండున్నర నుండి 5 సంవత్సరాల లోపు బాల బాలికలను అంగన్వాడీలో చేర్పించడం ద్వారా బాలామృతం, పాలు, గుడ్లు తో పాటు ఒక పూట పోషకాహారంతో కూడిన భోజనం అందించడం వల్ల పిల్లల ఎదుగుదలకు ఇవి తోడ్పడతాయని తెలిపారు.. తెలుగు, ఆంగ్లం, గణితం కు సంబంధించిన ప్రాథమిక భావనలను ఆకర్షణీయమైనటువంటి చార్టులు , ఫ్లే కార్డులు, బొమ్మలు, శ్రవణ పరికరాలతో విద్యార్థులకు బోధించడం ద్వారా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు విద్యాభ్యాసం సులువుగా అవుతుందని అన్నారు . జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు ఒక పూట భోజనం, పాలు గుడ్లు బిడ్డ ఎదుగుదల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ సిడిపిఓ పద్మలత, సూపర్వైజర్ పుష్పలత, పోషణ కోఆర్డినేటర్ వెంకట్, అంగన్వాడీ టీచర్లు జి స్వరూప,అనందా, శాంతి,పార్వతి,అనిత గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట జూన్ 18 ప్రజా జ్యోతి :** ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి బుధవారం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వివేక్ వెంకటస్వామిని సచివాలయంలో దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ కూడా మంత్రికి పూలగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.



## జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఎంఈఓ కు వినతి పత్రం.



**కల్హేర్./నారాయణఖేడ్. 18. జూన్ ట ప్రజా జ్యోతి..** ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని మండల విద్యాధికారి విశ్వనాథ్ మండల పరిధిలోని తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో జర్నలిస్టుల వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు అధ్యక్షుడు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా విద్యాధికారి జూన్ 11వ తేదీన జారీచేసిన ఎల్.ఆర్ నెంబర్ 3106/బి/2025 సర్క్యులర్ ను జారీ చేయడం జరిగిందన్నారు. జారీ అయిన సర్క్యులర్ నారాయణఖేడ్. మరి పరిసర మండలాల్లోని. కల్హేర్. సిర్గాపూర్ నిజాంపేట్. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంఇఓ నారాయణఖేడ్ లోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ ఖైసర్, మధుసూదన్ రెడ్డి (మధు), గోపి, రౌఫ్, డైనియల్, వెంకటేశం, పుండరీకం, కాశీనాథ్, రాములు, బాలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పెళ్లి రోజు 25. మొక్కలు



**జగదేవపూర్: జూన్ 18(ప్రజాజ్యోతి)** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో జగదేవపూర్ మండలంలో అలిరాజ్ పేట గ్రామానికి చెందిన భాగంగా మొగిలి లలిత నరసింహారెడ్డి పెళ్లి రోజు సందర్భంగా 25 మొక్కలు జగదేవపూర్ ప్రముఖ దేవస్థానం మధునదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇట్టి రెడ్డి అర్చన శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మొక్కలు మొక్కలు నాటారు. గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్, సినీ హీరో అనిల్ మొగిలి తల్లి తండ్రులు మొగిలి లలిత నరసింహారెడ్డి గార్ల 38వ వివాహ వార్షిక పెళ్లిరోజు సందర్భంగా జగదేవపూర్ మండల్ లోగల స్థానిక ప్రముఖ దేవస్థానం మధునదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు పిలుపుమేరకు వారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో 25 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మొగిలి లక్ష్మి, వశిష్ట రెడ్డి, ఆలయ పెద్దలు, ఇట్టిరెడ్డి -హనుమంత రెడ్డి, సువర్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి, రమ,ఇట్టి రెడ్డి -అర్చన శ్రీధర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.